keratam.in
కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
www.digital.keratam.in
సోమవారం, 23 అక్టోబర్ 2023 08

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు

# విజయదశమి శుభాకాంక్షలు

**ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**శామ్, అక్టోబర్22(కెరటం ప్రతినిధి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు రేగా కాంతారావు విజయదశమి పండుగ శు భాకాంక్షలు తెలిపారు. దసరా రోజున పాలపిట్టను దర్శించుకొని పవిత్రమైన జమ్మిచెట్టుకు పూజలు చేసే గొప్ప సాంప్రదాయం మనదని అన్నారు. జమ్మి ఆకును బంగారంలా భావించి పంచుకొంటూ, పెద్దల ఆశీర్వాదాలను అందుకుంటూ, అలయ్ బలయ్ తీసుకొంటూ ప్రేమాభిమానాలను చాటుకోవడం మంచి సంప్రదాయమని ఆయన తెలిపారు. దసరా పండుగ రోజున ఏ కార్యాన్ని ప్రారంభించిన విజయం సాధిస్తామని గొప్ప నమ్మకం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో సంబరంగా ఇంటిల్లిపాదీ దసరా పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఅర్ సారధ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అధ్భుత ప్రగతి సాధించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు సమన్వయం చేసుకుంటూ అనేక పథకాలతో క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందిస్తూ వారికి అండగా, ఆసరాగా కుటుంబ పెద్దగా ముం దుండి నడిపిస్తున్న కేసీఅర్‌కి భగవంతుడు మరింత శక్తిని, ఆరోగ్యాన్ని, అయిషను ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాని ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. దుర్గాదేవి ఆశీస్సులతో.. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

# ఆత్మీయులకు దసరా శుభాకాంక్షలు

**తెలంగాణా రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాస రావు**

**శామ్, అక్టోబర్22(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్, డాక్టర్ జీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాసరావు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విజయాలను అందించే విజయ దశమిగా జరుపుకునే దసరా రోజున పాల పిట్టను దర్శించి, జమ్మిచెట్టుకు పూజలు చేసి, జమ్మి ఆకును బంగారంలా పరస్పరం పంచుకొంటూ, పెద్దల ఆశీర్వాదాలను అందుకుంటూ, అలయ్ బలయ్ తీసుకొంటూ ప్రేమాభిమానాలను చాటుకో వడం అనాదిగా వస్తున్న సంప్రదాయమని డాక్టర్ గడల శ్రీనివాస రావు గుర్తు చేశారు. దశహస్తాలతో.. దశాయుధాలతో దర్శన మిస్తూ.. అష్టాదశ సిద్ధులను అనుగ్రహించే అమ్మ అనుగ్రహంతో విజయదశమి సాక్షిగా విజయాలు జయ..జయధ్వానాలుగా తెలం గాణా ప్రజలందరి ఇంటి పేరుగా మారా లని మనసారా కోరుకుంటూ... తెలంగాణ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్, డాక్టర్ జీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాసరావు విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు.








## చెడుపై మంచి సాధించిన

# విజయానికి ప్రతీక దసరా

**ప్రముఖ విద్యావేత్త, బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి జేవీఎస్ చౌదరి**

**శామ్, అక్టోబర్22(కెరటం ప్రతినిధి)**

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా పండుగను ఎంతో వైభవంగా జరుపుకుంటారని ప్రముఖ విద్యావేత్త, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి జేవీఎస్ చౌదరి అన్నారు. దసరా పండుగను పురస్కరించుకుని జిల్లా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దసరా పండగ భారతదేశం మొత్తం ఎంతో ఘనంగా జరుపుకుంటారని, దసరా పండగ సందర్భంగా దేవీ నవరాత్రులు, బతకమ్మలు, శుభ కార్యక్రమాలు ప్రారంభించి మంచిని పెంచాలని, చెడును పారద్రోలాలి అని దేశ ప్రజలందరూ ఘనంగా జరుపుకునే అతిపెద్ద సంబరం దసరా పండుగ అని తెలిపారు. జమ్మి చెట్టును పూజించడం, పాలపిట్టను దర్శించడం దసరా పండగ ప్రత్యేకతలని తెలిపారు.



కొత్త ఇంటి నిర్మాణం చేపట్టాలన్నా, కొత్త వాహనాలు కొనుగోలు చేయాలన్నా, శుభ కార్యక్రమాలు ప్రారంభించాలన్నా, దసరా పండగను ఒక ప్రత్యేక పండుగగా భారత దేశ ప్రజలు జరుపుకుంటారని, దసరా పండగ అనేది కుల మతాలకు అతీతంగా జరుపుకునే అతిపెద్ద సంబరం అని పేర్కొన్నారు. చెడును పారద్రోలాలని, అంతా మంచే జరగాలని ప్రతి భారతీయ పౌరుడు కోరుకునే పెద్ద పండుగ అని, దసరా పండగ రోజున దేశ ప్రజలకు, ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు, కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు అంతా మంచే జరగాలనిప్రముఖ విద్యావేత్త, బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి జేవీఎస్ చౌదరి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు

◆ **కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు**

**శామ్, అక్టోబర్22(కెరటం ప్రతినిధి)**



దసరా పండుగ సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. లోక కంటకుడైన మహిషా సురుడిని జగన్మాత సంహరించినందుకు దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా ఈ పండుగ జరుపుకొంటున్నా మని అన్నారు. ధర్మానిదే అంతిమ విజయమని విజయదశమి చాటి చెప్పిందని శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ప్రజలందరి జీవితాల్లో ఈ పండుగ వెలుగులు నింపాలని సుఖ శాంతులతో, సిరి సంపదలతో ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు కలిగేలా దీవించాలని దుర్గామాతను దసరా సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు ప్రార్థించారు. దుర్గా మాత ఆశీస్సులతో.. ప్రజల ఆశీర్వాదంతో కొత్తగూడెంలో మరోసారి బీఆర్ఎస్ పార్టీ గెలవబోతోందని, బీఆర్ఎస్ పార్టీ మూడో సారి అధికారంలోకి రాబోతోందని తెలిపారు.

# జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

**అశ్వారావుపేట కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కమిటి సభ్యురాలు వేముల భారతి**

**శామ్, అక్టోబర్22(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కమిటీ సభ్యురాలు, అశ్వారావుపేట ఎంపిటిసి వేముల భారతి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలం దరి జీవితాల్లో ఈ పండుగ వెలుగులు నింపాలని సుఖ శాంతులతో, సిరి సంపదలతో ప్రతి ఒక్క కుటుం బానికీ విజయాలు కలిగేలా దీవించాలని దుర్గామాతను దసరా ప్రార్థించారు. లోక కంటకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా ఈ పండుగ జరుపుకొంటున్నామని అన్నారు. ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు కలిగేలా దుర్గామాత దీవెనలు, ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. దసరా రోజున పాలపిట్టను దర్శించుకొని



పవిత్రమైన జమ్మిచెట్టుకు పూజలు చేసే గొప్ప సాంప్రదాయం మనదని అన్నారు. జమ్మి ఆకును బంగారంలా భావించి పంచుకొంటూ, పెద్దల ఆశీర్వాదాలను అందుకుంటూ, అలయ్ బలయ్ తీసుకొంటూ ప్రేమాభిమానాలను చాటుకోవడం మంచి సంప్రదాయమని ఆయన తెలిపారు. దసరా పండుగ రోజున ఏ కార్యాన్ని ప్రారంభించిన విజయం సాధిస్తామని గొప్ప నమ్మకం ఉంటుందన్నారు.దేశం సుభిక్షంగా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు విముక్తి దొరకాలంటే కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు. సంక్షేమ పాలన అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు.

## కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

**టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు**

**శామ్, అక్టోబర్22(కెరటం ప్రతినిధి)**



విజయదశమి పర్వదినం సంద ర్భంగా కొత్తగూడెం నియోజక వర్గ ప్రజలందరికీ టిటిపిసిసి సభ్యులు నాగా సీతారాములు దసరా శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ అన్నింటా శుభం చేకూరాలని వేడుకు న్నారు. లోక కంటకుడైన మహిషాసు రుడిని జగన్మాత సంహా రించి నందుకు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అని, ఎప్పటికైనా మంచిదే అంతిమ విజయమని మానవాళికి చాటి చెప్పిందని ఆయన తెలిపారు. దసరా పండుగలో మన సాంప్రదాయం, సంస్కృతితో పాటూ ఆత్మీయత ఉందన్నారు. జగన్మాత ఆశీస్సులతో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలంతా సుఖశాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు కలిగేలా దుర్గామాత దీవెనలు, ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. దేశం సుభిక్షంగా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు విముక్తి దొరకాలంటే కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు. సంక్షేమ పాలన అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు.



## విజయదశమి శుభాకాంక్షలు

**నిర్భయ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు మల్లెల ఉషారాణి**

**శామ్, అక్టోబర్22(కెరటం ప్రతినిధి)**

జిల్లా ప్రజలకు నిర్భయ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, ప్రముఖ న్యాయవాది మల్లెల ఉషారాణి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ విజయ దశమి పర్వదినాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని ఆకాంక్షిం చారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదా యాలు, ఆచారాలకు ప్రతీకగా ప్రకృతితో మమేకమైన బతుకమ్మ పండగ సందర్భం గా 9 రోజుల పాటు ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలతో మహిళలు బతుక మ్మలు పేర్చి ఆటా పాటలతో వైభవంగా నిర్వహించుకున్నామని చెప్పారు.

# ఘనంగా కొమరం భీం జయంతి

**శామ్, అక్టోబర్22(కెరటం ప్రతినిధి)**

ఇల్లందు బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో మన్యం దొర కొమరం భీమ్ జయంతిని బీఎస్పీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఎస్పీ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి బాదావత్ ప్రతాప్ మాట్లాడుతూ జల్, జమీన్, జంగిల్ నినాదంతో నిజాం రాజు నిరంకుశ పాలనపై ఉక్కుపాదం మోపిన అడవిబిడ్డ, మన్యం దొర కొమరం భీం 122వ జయంతి సందర్భంగా ఆదివాసీ పోరాట వీరుడుని స్మరించుకుంటూ భూమి కోసం, భుక్తి కోసం, స్వరాజ్యం కోసం నిజాం ప్రభువుల మీద కొమరం భీం చేసిన గొరిల్లా యుద్ధాల ఆనవాళ్లు ఇంకా ఏజెన్సీ ప్రాంతాల్లో కళ్ళకు కనపడుతూనే ఉంటాయి. ఆ మన్యం వీరుడి ఆశయాలను సాధించే క్రమంలో ప్రతి ఆదివాసీ, గిరిజనులు ఐక్యంగా పోరాటం చెయ్యాలి అని పిలుపునిచ్చారు. బీఎస్పీ పార్టీ తరపున ఇల్లందు యువ నాయకుడిగా ప్రభుత్వానికి విన్నవించేది ఒక్కటే తక్షణమే పోడు భూముల సమస్యలను పరిష్కరించాలి, పోడు భూమి పట్టాలు అందజేయాలి.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లేతకుల కాంతారావు నియోజకవర్గం అధ్యక్షులు తచ్చేడి సత్యనారాయణ దొర, మండల నాయకులు ప్రభాకర్, ఈసాల చంద్రశేఖర్, రమేష్, మంగీలాల్, సందీప్, బాలు, లోకేష్ కొమరం భీమ్ పోరాట హక్కుల సమితి పునెం కోటయ్య,జై భారత్ బీసీ హక్కుల పోరాట సమితి వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# దసరా శుభాకాంక్షలు..

**కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి**

**శామ్, అక్టోబర్22(కెరటం ప్రతినిధి)**



దసరా పండుగ సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి కొత్తగూడెం మున్సిపాలిటీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. దసరా పండుగలో మన సాంప్రదాయం, సంస్కృతితో పాటూ ఆత్మీయత ఉందన్నారు. జగన్మాత ఆశీస్సులతో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలంతా సుఖశాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు కలిగేలా దుర్గామాత దీవెనలు, ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. లోక కంటకుడైన మహిషాసు రుడిని జగన్మాత సంహరించి నందుకు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అని, ఎప్పటికైనా మంచిదే అంతిమ విజయమని మానవాళికి చాటి చెప్పిందని ఆయన తెలిపారు. దసరా పండుగలో మన సాంప్రదాయం, సంస్కృతితో పాటూ ఆత్మీయత ఉందన్నారు.